నేరస్తుడికి రెండేళ్ల జైలు శిక్ష

కొడంగల్,అక్టోబరు 9ప్రభాతవార్త రోడ్డు ప్రమాదంలో మృతిచెందడానికి కారణమైన నేరస్తుడికి రెండేళ్ళ జైలుశిక్ష విధిస్తు కొడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రథమశ్రేణీ న్యాయమూర్తి శ్రీరాం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జివి సత్య నారాయణ తెలిపారు. ఎస్సై కథనం మేరకు..గత 7 ఏళ్ళ క్రితం మండలంలోని పర్సాపూర్ఖ గ్రామం నుంచి తాండూర్‌లో తమ బంధువులను చేసేందుకు వెళ్తున్న నెంబర్ ఎపి28ఎన 8388 గల వాహనంలో ప్రయాణిస్తున్న సందర్భంలో డ్రైవర్ సంతోష్ అజాగ్రత కారణంగా పట్టణ సమీపంలోని రామాలయం దగ్గర ఆగి ఉన్న చొప్పబండిని ఢీకొట్టడం జరిగింది.ఈ క్రమంలో వాహనంలో ఉన్న మోహన్ అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుని భార్య సందుల సరోజ ఫిర్యాదు మేరకు అప్పట్లో కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయగా ఏడేళ్ళుగా విచారణ కొనసాగుతున్న క్రమంలో వాదోపవాదాల అనంతరం మంగళవారం న్యాయమూర్తి వెలువరించిన తీర్పులో నేరస్తుడినికి రెండేళ్ళ జైలుశిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ఎంత టివారైనా శిక్ష తప్పదని ఎస్సై జీవి సత్యనారాయణ తెలిపారు.

ఈడబ్ల్యుఎస్ కోటాను నిర్ధారించండి : శ్రీనివాస్

షాద్‌నగర్, ప్రభాతవార్త, అక్టోబరు 9 : ఓసీలలో ఈడబ్ల్యుఎస్‌లు ఎంతమంది ఉన్నారని అనే విష యాన్ని ప్రకటించాలని మొత్తం బీసీ సమాజ్ టీజీ శ్రీనివాస్ బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో ఓసీలు 6.98 శాతం మాత్రమే ఉన్నారని, వారిలో ఈడబ్ల్యుఎస్‌లు 1.8 శాతం మాత్రమే ఉన్నారని 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఒక అంచనా ఉందని, కానీ ప్రభు త్వం వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని, అందువల్ల బీసీలకు నష్టం కలుగుతుందని, టీచర్ల నియామకాల్లో బీసీలు అత్యధికంగా ఉద్యోగాలు రాకుండా పోయాయని ఆరోపించారు. 75 ఏళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని, 60 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉద్యోగాల్లో కల్పిస్తున్నాయని, స్థానిక సంస్థల్లో 22 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని, రెండు శాతం ఉన్న ఓసీ (ఈడబ్ల్యుఎస్)లకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడం అంటే బీసీలకు అన్యాయం చేయటమని అన్నారు. ఈడబ్ల్యుఎస్ సమస్యపై సమీక్ష నిర్వహించి వారు ఎంతమంతి ఉంటే అంత శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9, ప్రభాతవార్త మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగ జరిగాయి. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ, షెడ్యూల్డ్ తెగల, విద్యా, ఫారసరఫరాలశాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబ రాలు జరిగాయి. ఈ బతుకమ్మ సంబరాల్లో డిఆర్ఓ హరి ప్రియ పాల్గొని బతుకమ్మ ఆట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పలువురు అధికారులు, మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలను ఆట, పాటలతో ఘనంగ మహిళా ఉద్యోగులు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

సరోజినీదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో..

శంషాబాద్, అక్టోబర్ 9 ప్రభాతవార్త శంషాబాద్ పట్టణంలోని సరోజినీ దేవి మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సరోజినీదేవి మహిళా మండలి అధ్యక్షురాలు సునంద స్నేహ మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు దీపా మల్లేష్ ధర్మగిరి దేవాలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు స్వాతి దత్తు ఆధ్వర్యంలో దసరా వేడుకల సందర్భంగా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడుతూ పాడుతూ సరదాగా గడిపారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకుని బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్య సునీత విజయ బాలమణి అనుపమ భారతి సువర్ణ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడివో కార్యాలయంలో ..

ధారూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో బుధవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపారు. పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మను అలంకరించి పాటల మధ్య బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాజిత బేగం ఎంపిడివో నర్సింలు ఎంపివో షఫీ ఉల్లాఖాన్ పంచాయతీ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో సంబురాలు

కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

శంషాబాద్ పట్టణం సరోజినీదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో..

తహశీల్దార్ కార్యాలయంలో..

కొడంగల్,అక్టోబరు 9ప్రభాతవార్త తెలంగాణారాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని కొడంగల్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 8వ రోజు తహశీల్దార్ విజయ్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్, తాహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు మండలస్థాయి శాఖల సిబ్బంది బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఉత్సవాల్లో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ అనిత, సిబ్బంది సంధ్యారాణీ, సుజాత, జ్యోతి, వ్యవసాయశాఖ ఏఈ లావణ్యలతో పాటు జూనియర్ అసిస్టేంట్‌లు గోపాల్ పాల్గొని బతుకమ్మలతో పాల్గొని ఆడి, పాడి సంబురాలు చేసుకున్నారు.

చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిబితారెడ్డి

ధారూర్, అక్టోబరు త9 ప్రభాతవార్త విద్యావ్యవస్థకు కేసిఆర్ సర్కార్ పెద్ద పీట వేసిందని సమాజమార్పు విద్యార్థులతో వస్తుందని ప్రతి విద్యార్థినీ ఉన్న లక్ష్యంతో చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మాజీ విద్యా శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో కోస్గం లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మం డలంలో 2023-24 సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధిం చిన విద్యార్థులకు అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మౌలిక వసతుల శాఖ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్ శభప్రద్ పటేల్ విజయ్‌కుమార్ సిబితా ఆనంద్ మాజీ ఎంపిపి చంద్రకళ మాజీ జెడ్పిటిసి సుజాత నాయకులు వేణుగోపాల్ రెడ్డి అనంతరెడ్డి కమల్ రెడ్డి చంద్రమౌలి మాజీ సర్పంచ్ విశాల హఫీస్ యాత్రగౌడ్ జైపాల్ రెడ్డి శశాంక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ-ఆఫీసుల ద్వారానే ఫైల్స్ కదలాలి
జిల్లా కలెక్టర్ కె.శశాంక

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త : ఈ ఆఫీసు విధానంలో వచ్చిన ఫైళ్లను పరిశీలిస్తామని కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం సమీకృత సముదాయ భవనంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఆఫీసు ద్వారా వచ్చిన ఫైళ్లను మాత్రమే పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిపాలన అంశాల్లో వ్యవహరించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫైళ్ల విషయంలో చివరి నిమిషం వరకు ఆలస్యం చేసి, తదనంతరం ఫైళ్ల ఆలస్యానికి కారణమవుతూ నిర్వీర్యం చేసే అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, సెక్షణ్ అధికారుల వరకు ప్రభుత్వ శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఈ ఫైల్ విధానంలో ట్రైనింగ్ తీసుకుని టోకన్లు అందుకోలేని అధికారులు త్వరితగతిన ఈ ఆఫీస్ టోకన్‌లు కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రతి శాఖకు సంబంధించిన మెయిలింగ్ నిర్వహణ విధానంలో కూడా అధికారిక ఇమెయిల్ వాడాలని తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక దశలో ఈ ఈఫీస్ నిర్వహణపై రెండు దఫాలుగా జిల్లా వివిధ శాఖల అధికారులకు, శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లాలో అమలుపరుస్తున్న ఈ ఆఫీస్ ప్రణాళికలను వివిధ శాఖలతో రూపొందించి అమలుపరుస్తున్న కార్యాచరణ ప్రణాళికల సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని శాఖలకు అందించామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో సంగీత, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణరెడ్డి, ఎన్.ఐ.సి.అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యేలు శుభాకాంక్షాలు
- వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజాభిప్రాయాన్ని గౌరవించండి
నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామిక చర్య
మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త : కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీల పేరుతో రైతుల భూములను లాక్కొవడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా పాదయాత్ర చేసి నిరసన తెలిపాలని సిద్ధం అయినా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టును మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రజాపాలన అంటూ గొప్పలు చెప్పకునే ప్రభుత్వం,ఇనుప కంచెలు తొలిగించామని ధర్నా చౌక్ తెరిచామని ఒక వైపు చెబుతూ,మరోవైపు ప్రజాస్వామయ్యయుతంగా, శాంతియుతంగా పాదయాత్ర చేపడితే ఎందుకు అడ్డుకుంటారని ప్రశ్నించారు. ఇలాంటి నిర్భందాలు గతంలో ఎన్నడూ చూడలేదని,గ్రామం నుండి మొదలు కొని నగరం వరకు వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం జరిగిందని వారందరినీ వెంటనే విడుదల చేయాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డితో పాటు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇతర ప్రజాప్రనిధులు,పార్టీ నాయకులు అరెస్టును తీవ్రంగా ఖండించారు.అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అపలేరని ఫార్మా సిటి కోసం ఇప్పటికే సిద్ధంగా ఉన్న భూములను వదిలిపెట్టి కొడంగల్ పరిధిలోని 5 గ్రామాల్లోని 3 వేల ఎకరాల భూమి సేకరించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

స్వేచ్ఛను హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : తెలంగాణలో ప్రతిపక్షం గొంతు నొక్కి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని, కొడంగల్ ఫార్మాసిటీ ఏర్పాటును ప్రజల అభిప్రాయానికి భిన్నంగా ఏర్పాటు చేయడం పట్ల మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీకి వ్యతిరేఖంగా రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ తరుపున సంఘీభావం తెలియజేయడానికి వెళ్లగా తనను ఉమ్మడి జిల్లా పోలీసులు అరెస్టు చేసి పరిగి, షాద్‌నగర్ ప్రాంతాల మీదుగా అక్రమంగా వాహనంలో తిప్పారని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి స్థానిక మీడియాతో ఆందోళన వ్యక్తం చేశారు. పాదయాత్రకు అనుమతి లేదనే సాకుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసుల చేత తమ గొంతు నొక్కుతున్నారని షాద్‌నగర్ మీడియాకు వివరించారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల ఉమ్మడి ఎమ్మెల్సీగా తనకు కొన్ని స్వేచ్ఛా పరిధి ఉందని, రైతులు, ప్రజల తరఫున నిరసన, ఆందోళన తెలియజేసే హక్కు తనకు ఉందని వివరించారు. తనతో పాటు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తదితరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వాహనంలో పోలీసులు బలవంతంగా కూర్చొని కొడంగల్ నుండి పరిగి, షాద్‌నగర్‌ల మీదుగా అనవసరంగా తిప్పారని ఎమ్మెల్సీ నవీన్ తెలిపారు. ప్రజల ఆకాంక్షకు వ్యతిరేఖంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటు తగదని దీనిని ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిరంతరం వ్యతిరేఖిస్తుందని అన్నారు. కాలుష్యం లేని పరిశ్రమలను జిల్లాలో స్థాపించాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతుందని, కాలుష్యకర విషం చిమ్మే ఫార్మాసిటీని ప్రజలు వ్యతిరేఖిస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులను ఆయన కలుసుకున్నట్లు తెలిపారు.

నిరుపేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు టౌన్ అక్టోబరు9,ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.బుధవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో తాండూరు పట్టణ,తాండూరు మండలం,బషీరాబాద్ మండలాలకు చెందిన 54 మందికి సిఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.18 లక్షల 40 వేల చెక్కులు ఎల్ఓసిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తుందన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం పొందేందుకు తోడ్పాటు అందిస్తుందన్నారు.అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో సుద్ధ,బండల కర్మాగారం, మున్సిపల్ ,పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల కోసం తాండూరులో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే తాండూరులోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు దృష్టిసారిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, నాయకులు అబ్దుల్ రవూఫ్,అజయ్ ప్రసాద్,రాందాస్,పండరి,కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

త్వరగా మెడికల్ కళాశాల పనులు పూర్తి చేయాలి
జిల్లా కలెక్టర్ కె.శశాంక

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త : సకాలంలో మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నం మండలం మంగళపల్లిలో ఏర్పాటు చేస్తున్న మహేశ్వరం మెడికల్ కాలేజీ పనులను జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలో జరగాల్సిన పనులు, అందుబాటులోకి తీసు కురావాల్సిన పరికరాలు, కాలేజీ వసతుల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేసే విధం గా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ కాలేజీ పనులు నిర్వ హిస్తున్న సమయంలో సివిల్ పనులు, సిబ్బంది నియామకం, ల్యాబ్‌లు, హాస్టల్ వసతులు తదితర సంబంధిత పనులు అన్ని సకాలంలో పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయండి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : మండలంలోని ఎలికట్ట గ్రామ పరిధిలో గల హజరత్ సయ్యద్ అబ్బాస్ షా ఖాద్రీ చిస్టీ ఉరిఫియత్ పీర్‌గైబ్ సాబ్ రహమతుల్లా 175వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 21 నుండి ప్రారంభం కానున్నాయని దర్గా నిర్వాహకుడు మహ్మద్ అన్వర్ పాష వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 21న గంధోత్సవంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్ పాల్గొంటారని తెలిపారు.

కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకుల ధర్నా
ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చేంత వరకు ప్రభుత్వ నియామకాలు నిలిపివేయాలి

మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ధర్నాచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9, ప్రభాతవార్త మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు ధర్నా చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్దకు ఎంఆర్‌పిఎస్ నాయకులు ర్యాలీగ విచ్చేసి ధర్నా చేశారు. ఎంఆర్ఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చేంత వరకు ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ నాయకులు ధర్నా చేసి నిరసనలు తెలిపారు. ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్‌మాదిగలు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30ఏళ్లుగా పోరాటాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. గత 30ఏళ్ల నుంచి చేస్తున్న పోరాటానికి న్యాయం లభించిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కూడ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారని, దేశంలోనే తొలి తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తుందని తెలిపారని వారు అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ నోటిఫికేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్‌ను తెస్తామని చెప్పారని, రెండు నెలలు కావస్తున్నా అమలు కావటం లేదని అన్నారు. ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్‌మాదిగలు డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేశారని, ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదని ఎస్సీ మాదిగలకు అన్యాయం చేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్‌కు వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బంగరుగల్ల శంకర్‌మాదిగ, బికూర స్వామి, పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూజకు వెళ్లివచ్చే లోపే ఇంట్లో చోరీ

మేడ్చల్, అక్టోబరు 9. ప్రభాతవార్త ః నవరాత్రి ఉత్సవాలకు వెళ్లి వచ్చేలోగ గుర్తు తెలియని దుండగులు ఇంట్లో చొరబడి ఆభరణాలు, నగదును దోచుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాదితుడు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని బాలా జీనగర్‌లో నివాసముం టున్న రాజేంద్రప్రసాద్ మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి స్థానికంగా జరుగుతున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. అనంతరం ఆయన రాత్రి 9.30 గంటలకు తిరిగి వచ్చేవరకు తుండగులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న తొమ్మిది తులాల బంగారం, ఐదు కిలోల వెండి ఆభరణాలు, రూ 8 వేల నగదును దోచుకెళ్లారు. రాజేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 9) : తెలంగాణ ప్రభుత్వ శాసనమం డలిలో ప్రభుత్వ చీఫ్ విప్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శుభాకాంక్షలు తెలిపా రు. శాసన మండలిలోని మహేందర్ రెడ్డి ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.


మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

సీనియర్ సిటిజన్స్‌కు ఆసరా వస్తువుల అందజేత

సీనియర్ సిటిజన్స్‌కు ఆసరా వస్తూవుల అందించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ వయోధిక దినోత్సవం పురస్కరించుకుని అరవై ఏండ్లపైబడిన వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ట్రస్ట్, వెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ వైఎస్ఆర్.మూర్తి నిర్వహణలో వీల్‌చైర్స్, పూత కర్రలను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ డైరెక్టర్ ఎ.శేషగిరిరావు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసంప్రవేశపెట్టిన రూ.5లక్షల ఆయుష్మాన్‌భారత్ పథకం గురించి వివరించారు. వైఎస్ఆర్.మూర్తి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా వృద్ధులకు ట్రస్ట్ చేస్తున్న సహాయ సహకారాలు గురించి వివరించారు. కరోనా సమయంలో వృద్ధులకు అందిందిచిన సహాయం వారి ప్రతిభ వెలుగులోకి తెచ్చేందుకు నిర్వహిస్తున్న పాటలపోటీల గురించి వివరించారు. హెల్ ఏజ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ శ్యామ్ మాట్లాడుతూ నేడు జరుగుతున్న మోసాల గురించి వివరిస్తూ వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ ఓవిఎస్‌డి.ప్రసాద్ వయోవృద్ధులకు ఎట్టి అవసరాలు వచ్చినా తమను సంప్రదించాలని కోరారు. తొంబై సంవత్సరాలుపైబడిన టీవీ.సుబ్రహ్మణ్యంను సైబర్ క్రైమ్ విషయ నిపుణులు శ్యామ్‌ను సత్కరించారు.

భక్తుల జయజయధ్వానాలతో మారుమ్రోగుతున్న ఆలయాలు

సరస్వతి అలంకారంతో అమ్మవారు

చిక్కడపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త: భక్తులు జయజయధ్వానాలతో వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మారుమ్రోగింది. శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అయం ఈవో మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ నేతృత్వంలో జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణల చేశారు. సరస్వతిదేవిని దర్శించుకోవడం ద్వారా విద్యార్థులు వాగ్దేవి అనుగ్రహం పొంది సర్వవిద్యలలో రాణిస్తారని భక్తుల నమ్మకం. కాగా గురువారం అమ్మవారు దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవి అలంకారంతో దర్శనమిస్తారు. కాగా గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంతో దర్శనమిస్తారు.

ప్రారంభమైన దుర్గా మాత మహోత్సవాలు

శ్రీ దుర్గా మాత మహోత్సవాలలో పాల్గొన్న మహిళలు

చార్మినార్, అక్టోబరు 9 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని ఘాన్సీ బజార్, కోకరివాడి, షక్కర్‌కోట, చేలాపుర, ఝూలా, రికాబ్‌గంజ్, ఆనందగల్లీ, మీరాలం మండి, పెట్లాబూర్జుతో పాటు పలు ప్రాంతాలలో వేలాది మంది బెంగాలీలు ఉన్నారు. ప్రతీ సంవత్సరం బెంగాలీలు ఎంతో వైభవంగా శ్రీ దుర్గామాత ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే బుధవారం హైదరాబాద్ చార్‌కమాన్ బెంగాలీ సమితితో పాటు పన్నెండు బెంగాలీ సంఘాలు పలు ప్రాంతాలలో శ్రీ దుర్గా మాత విగ్రహాలను ప్రతిష్టించారు. చార్‌కమాన్‌లోని పి.సత్యనారాయణ భవన్‌లో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమతి అధ్యక్షులు దీపాంకర్ పాల్ మాట్లాడుతూ గత ఇరవై ఐదు సంవత్సరాలు నుంచి ఘనంగా శ్రీ దుర్గా మాత ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ చారకమాన్ బెంగాలీ సమితి అధ్యక్షులు బాబూలాల్, మహిళా కమిటి అధ్యక్షురాలు మంజిరా నస్కర్, సిఎ తుంపా, మూ నస్కర్‌లు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి : రమేష్ యాదవ్

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి నాయకులు రమేష్ యాదవ్, భక్తులు

యాకుత్‌పుర, అక్టోబరు 9 ప్రభాతవార్త : శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా పూలబండ క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత విగ్రహానికి సీనియర్ బిజెపి నాయకులు రమేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ కార్యక్రమంలో పూజ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మహేష్, సంతోష్ ప్రవీణ్, రమ, తులసి, శ్రీనుతో పాటు పలువురు పాల్గొన్నారు.

అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ఆలీకేఫ్ చీరస్తా వద్ద ఉన్న ఎస్.ఆర్.జి ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, కాంటెస్టెడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రోహిన్ రెడ్డి, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ సీనియర్ నాయకులు పాల్గొన్న దృశ్యం

కేంద్రప్రభుత్వం గోవును జాతీయమాతగా ప్రకటించాలి

-పరమపూజ్య జగద్గురు శంకరాచార్యస్వామి శ్రీ అవిముక్తేశ్వరానంద సరస్వతిస్వామిజీ

రవీంద్రభారతి, అక్టోబరు 9 ప్రభాతవార్త : గోవు యావత్ జగతికి కేవలం పాలను అందించడమే కాక ప్రతీఒక్కరికీ ఎన్నోవిధాలా ప్రయోజనకారే కాక 33కోట్ల దేవతల ప్రతిరూపంగా గోమాతని హిందువులు పూజిస్తారని, తొలిరొట్టెను ఆ 33కోట్ల దేవతల రూపమైన గోమాతకు అంకితం చేస్తామని చెబుతూ గోవధ అనర్థాలకు చేటని కేంద్రప్రముభుత్వం వెంటనే గోవును జాతీయమాతగా ప్రకటించాలని జ్యోతిష్పీఠాధీశ్వర శంకరాచార్యస్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామిజీ అన్నారు. గోప్రతిష్ఠా ఆందోళన, గోధ్వజ్ స్థాపన భారత్ యాత్ర-2024ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర శంకరాచార్య స్వాగతకమిటీ ఛైర్మన్ లక్ష్మీరాజం ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ అవిముక్తేశ్వరానంద సరస్వతి మాట్లాడూ పూజ్యశ్రీ శంకరాచార్య గోమాతను జాతీయమాతగా ప్రకటించడానికి 22 సెప్టెంబరున అయోధ్య ధామలో రామకోట ప్రదక్షిణచేసి గోధ్వజ్ స్థాపన భారత్‌యాత్రను ప్రారంభించినట్లు, ఈ చారిత్రాత్మక యాత్ర ఈశాన్య భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోకి వెళ్లి గోప్రతిష్ఠ ధ్వజాన్ని స్థాపించినట్లు తెలిపారు. శంకరాచార్య ఈ యాత్రద్వారా భారతభూమిపై పూర్తిగా గోహత్య నిషేధించి, గోమాతను జాతీయమాతగా ప్రకటించేందుకు కృషిచేస్తున్నారని తెలిపారు. హిందూసమాజం గోరక్షకులకే ఓటువేయాలని, గోహత్యకు పాల్పడే పార్టీలకు ఓటువేయకండి, గోహత్యా పాపం చేయకండని హిందువులు హితవుపలికారు. గోసేవ భగవంతుడి సేవేనని, గోమాతలో అన్ని అంశాలు కలిసిపోతాయని, లలిత సహస్రనామంలో భగవతిని గోమాత అని పిలుస్తారని వివరించారు. గోమాత మన అన్ని కోరికలును నెరవేరే దేవత, ప్రత్యక్ష దైవమన్నారు. గోవును పాలకోసం కాదు.... ఆశీర్వాదం పొందడానికి గోసేవ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్, ఛైర్మన్ సి.లక్ష్మీరాజం, విజయ, శ్రీకాంత్ తదితర ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు.

సభలో ప్రసంగిస్తున్న శ్రీ అవిముక్తేశ్వరానాంద సరస్వతి స్వామిజీ

సంగీత నృత్య నాట్యకళలో శక్తి నిగూఢమై ఉంటుంది : నిర్మలారెడ్డి

యువకళోత్సవ గొల్లరామప్పకథ; భక్తప్రహ్లాద నాటక ప్రదర్శనల్లోని దృశ్యాలు

రవీంద్రభారతి, అక్టోబరు 9 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, నాటక తదితర కళల్లో ఎంతోశక్తి, ఔనత్యం నిగూఢమై ఉంటుందని, ఆ శక్తితో ఎన్నో కార్యాలు సఫలీకృతమౌతాయని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, మౌళిక సదుపాయాల సంస్థ అధ్యక్షురాలు టి.నిర్మలా జయప్రకాష్‌రెడ్డి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లోని కళాత్మక ఆసక్తిని గుర్తించి తదనుగుణంగా ఆయా కళలను నేర్పించి ప్రోత్సహిస్తే వాటిలో పేరుప్రఖ్యాతులు సాధించి అత్యున్నతస్థాయికి చేరుకొంటారని తెలిపారు. నాటకాలు మన సంస్కృతి, సంప్రదాయాలను ఫరిడవిల్లింపజేయడమే కాక సందేశాత్మకం, ఆధ్యాత్మికంగా ప్రయోజకారిగా ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, రాష్ట్ర సంగీతనాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరుగుతున్న యువకళోత్సవం మూడవ చివరిరోజు బుధవారం రాత్రి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి.నిర్మలా జయప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారిలతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి నాట్యప్రదర్శనలను ప్రారంభించి ప్రసంగించారు. అధ్యక్షోపన్యాసంలో డా. అలేఖ్య పుంజాల ఈ మూడురోజులపాటు జరుపుకొన్న యువకళోత్సవంలో సంగీతం, నృత్యం, నాటకం ప్రదర్శనలతో అలరించడమేకాక ముందుతరాలకు ప్రోత్సాహం, స్ఫూర్తినిస్తాయన్న సంతోషం, సంతృప్తి కలుగుతుందని అన్నారు. అనంతరం పూర్వ భారత ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు రచన ఆధారంగా అజయ్ మంకెనపల్లి దర్శకత్వంలో, వారి బృందంచే గొల్ల రామవ్వ కథ; శ్రీవెంకటేశ్వర సురభి థియేటర్‌వారి ఆధ్వర్యంలో భక్తప్రహ్లాద నాటకాల అద్భుత ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.

నేడు ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

-పెద్ద తాళ్లకుంటలో నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

అత్తాపూర్ అక్టోబరు9, ప్రభాతవార్త : శ్రీ ప్రణవ భక్త సమాజం హైదర్‌గూడ వారి ఆధ్వర్యంలో (గురువారం)నేడు జరగబోయే బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను పెద్ద తాళ్లకుంటలో శ్రీ ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహా, కమిటీ సభ్యులు వేక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...పెద్ద తాళ్లకుంటలో జరగబోయే బతుకమ్మ ఏర్పాట్లకు పూర్తి చేయాలని అన్నారు. హైదర్‌గూడ ఉప్పరపల్లి, శివానగర్, కృష్ణానగర్, కేశవ నగర్, రాధాకృష్ణ నగర్, కాంతరెడ్డి నగర్ కాలనీ వాసులతో పాటు చుట్టు పక్కల మరిన్ని కాలనీవాసులు ఆటపాటలతో ఆడుకుంటూ పెద్ద ఎత్తున్న బతుకమ్మలతో విచ్చేస్తారని అన్నారు. కావున కుంటలో పెరిగిన గుర్రపు డెక్క ఆకును పూర్తిగా తొలగించాలని, తాత్కాలిక బేబి పాండ్‌ను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి మరియు వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజులకి తెలియజేశారు. రాత్రిపూట చీకటి ఉంటుందని కాబట్టి భక్తులకు మహిళలకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షుడు బర్ల మల్లారెడ్డి, ప్రణవభక్త సమాజం ముఖ్యసలహాదారు నారగూడెం మల్లారెడ్డి, సాబాద విజయ్ కుమార్, కాకులారం కృష్ణ, ఎల్.వెంకటేష్, ఎం.ఉపేందర్ రెడ్డి, ఎం.శ్యాం సుందర్ రెడ్డి, ఎం.రామ్ రెడ్డి, గొల్ల అనిల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

సికింద్రాబాద్ అసెంబ్లీకి నిధులు విడుదల చేయాలి : ఆదం సంతోష్

అడ్డగుట్ట, అక్టోబరు 9 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరుతూ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ కుమార్ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందజేశారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ తదితరులు

బతుకమ్మ సంబరాల్లో కొంతం దీపిక

శివాజీ నగర్ బతుకమ్మ సంబరాల్లో కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, అక్టోబరు 9 ప్రభాతవార్త: దేశీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళ వారం మోండా డివిజన్ శివాజీ నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ దాండియ వేడుకలకు మోండా కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మహిళలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నీలిమా మహిళా గ్రూప్‌తో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అని ల్, రంగయ్య, భాగ్యశ్రీ, నీలిమలు పాల్గొన్నారు.

చింతల్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త

చింతల్ డివిజన్ చింతల్‌లో దుర్గామాత దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం చింతల్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చెల్ మల్లాజ్‌గిరి జిల్లా నాయకులు బండి శ్యామ్‌గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించారు. చింతల్ ఉత్సవకమిటీ నిర్వాహకులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

భరత్‌సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో : దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా బేధవానం కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వనగర్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరిజిల్లా భారతీయ జనతాపార్టీ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరనగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు నాగదీప్‌గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి వందలాదిమంది హజరై అమ్మవారి కృపకు పాత్రులై అన్నదానంలో పాల్గొన్నారు.

వడ్డెర కులస్థుల పరిరక్షణకు సమిష్టిపోరు తప్పదు

-రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య

కుత్బుల్లాపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త : తెలంగాణలో వడ్డెర కార్మికులకు, నాయకులకు రక్షణ లేకుండా పోతుందని రాష్ట్ర వడ్డెరసంఘ అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఆందోళన వ్యక్తం చేశారు. యశోధ ఆసుపత్రిలో వడ్డెరసంఘ నాయకులు కథాల్‌పై ఉద్దేశపూర్వకంగా దాడీచేయటంతో పాటు హత్యకు కుట్రపన్నినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆయన ఆందోళనవ్యక్తం చేశారు. కడ్తాల్ టోల్‌గేట్ వద్ద రాష్ట్రవడ్డెర సంఘనాయకులు పీట్ల కథాల్‌పై దాళ్లతో దాడీచేయటంతో పాటు ఆయనను కిడ్నాప్ చేసేందుకు ,హత్య చేసేందుకు సంజీవ్‌యాదవ్ అతని అనుచరులు యత్నించిన ఇంతవరకు వారిఐ ఎలాంటి చర్యలు లేకపోవడం విచారకరమన్నారు. కడ్తాల్ టోల్‌గేట్‌వద్ద సంజీవ్‌కుమార్ దాడీచేయటాన్ని ఖండిస్తున్నామని, తక్షణం సంజీవ్‌యాదవ్‌ను అరెస్టుచేయాలని లేనిపక్షంలో జిల్లా ఎస్పిదృష్టికి తీసుకుపోయి ఎస్పి కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోఖో నిర్వహిస్తామని, అతిదారుణంగా దాడీచేయటంతోపాటు భయభ్రాంతులకు గురిచేయడం వంటి విషయమై తాము పోలీసలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో మహిళా అధ్యక్షురాలు దేరంగుల రూప, యువజన విభాగం అధ్యక్షులు కొమ్మరాజుల శేఖర్, జగన్, రాము, కొమ్మరాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ కళాశాలలోని విద్యా సంస్థల లైసెన్స్ రద్దు : పి.ఎల్.శ్రీనివాస్

-విద్యార్థులకు, ఉద్యోగులకు ఎలాంటి ఆటంకాలు జరుగవు

విలేకర్ల సమావేశంలో మహబూబ్ కళాశాల అధ్యక్షులు పి.ఎల్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ప్యాట్నీ చౌరస్తాలో ప్రసిద్ధిగాంచిన మహబూబ్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న విద్యా సంస్థలకు జారీ చేసిన లైసెన్స్‌లను రద్దు చేసినట్లు మహబూబ్ నగర్ విద్యా సంస్థల అధ్యక్షులు పి.ఎల్.శ్రీనివాస్ తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకట్ నారాయణ ఎడ్యూకేషనల్ ఇనిస్టిట్యూట్‌కు 2015లో విద్యా సంస్థలు నడిపించేందుకు లైసెన్స్‌లు జారీ చేశామన్నారు. హైస్కూల్, ఇంటర్, డిగ్రీ, ఎస్.వి.ఐటీ. ఇంజనీరింగ్, ఎంబిఏ చదువుతున్న విద్యార్థులందరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యధా విధిగా క్లాస్‌లు కొనసాగుతాయన్నారు. అదే విధంగా టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగుల జీత భత్యాలు తామే చెల్లిస్తామన్నారు. ఇక నుంచి వి.ఎన్.ఇ.ఎస్.చైర్మన్‌గా కొనసాగుతున్న కె.వి.కె.రావ్‌కు ఎలాంటి హక్కులేదన్నారు. లైసెన్ రద్దు చేయడంతో కెవి.కె.రావ్ నిబంధనలకు విరుద్ధంగా బౌన్స్‌లర్లను పెట్టడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ కళాశాల మేనేజింగ్ కమిటీ ప్రతినిధులు వినోద్‌కుమార్, నరేశ్ యాదవ్, డాక్టర్ అనీల్‌కుమార్, డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : జంపనప్రతాప్

కంటోన్మెంట్, అక్టోబరు 9 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బోయిన్‌పల్లి చౌరస్తాలోని విద్యాగణపతి ఆలయంలో బిఆర్ఎస్ నాయకుడు ఆర్.టింకూగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దుర్గామాతను వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హుమాన్ పౌండేషన్ వ్యవస్తాపకులు ప్రకాశ్ బాంటియాలు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : టీఎన్.

కంటోన్మెంట్, అక్టోబరు 9 ప్రభాతవార్త: ఆకలి మంటలతో అలమటిస్తున్న నిరుపేదలకు అన్నదానం చేస్తే పుణ్యం కలుగుతుందని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ 3వ వార్డు సిఖ్ విలేజ్‌లో నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆనంద్, రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

పంజాగుట్టలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

శరన్నవరాత్రోత్సవాల్లో శ్రీసరస్వతీదేవిగా అమ్మవారు

శ్రీ సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

నాంపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త : తొమ్మిదిరోజులపాటు నేత్రపర్వంగా జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఈనాటి 8వ రోజు బుధవారం పార్వతీ అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు చదువులతల్లి సరస్వతిదేవికి పుస్తకాలు సమర్పించగా అర్చకస్వాములు 250మందికిపైగా విద్యార్థుల నాలుకమీద అమ్మవారి బీజాక్షరాలను హోమంనెయ్యి దర్భంతో వ్రాసి ఆశీర్వదించారు. తెలంగాణ దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామివార్ల దేవాలయంలో అమ్మవారికి శరన్నవరాత్రోత్సవాల్లో ఉదయం 5గంటల నుండి అమ్మవారి అభిషేకము; ఉదయం 9గంటలకు అమ్మవారి అలంకార దర్శనము; ఉదయం 10లకు అమ్మవారి హవనము, లఘు పూర్ణాహుతి, మహానివేదన; మధ్యాహ్నం 12 గంట టలకు మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ; రాత్రి 6.30గంటల నుండి శ్రీ లలితా సహస్రనామార్చన, నివేదన, మంగళహారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ కావించినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పి.లక్ష్మారెడ్డి తెలిపారు. అమ్మవారి దివ్యాలంకరణలో భాగంగా 10 గురువారం శ్రీదుర్గాదేవి అలంకారంతోపాటు ఉదయం 9 గంటలకు చండీ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన వివరించారు.

మార్కెట్‌కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేస్తాం!

-చిలుక మధుసూదన్ రెడ్డి

చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అబ్దుల్లాపూర్మెట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: మూసి ప్రక్షాళన చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు తెలియచేస్తూ మూసి తీర ప్రాంత రైతులకు మూసి ప్రక్షాళన చేయడం ద్వారా రైతులకు న్యాయంతో పాటు వారి కష్టాలు తీరుతాయని గడ్డి అన్నారం వ్యవసాయం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు వారి సంక్షేమమే తమకు ముఖ్యం అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండ్ల మార్కెట్ లో త్వరలో హమాలీలకు లైసెన్సులు ఇవ్వాలని, ఎవరైతే మార్కెట్ లో ఉండి కష్టపడి పని చేస్తున్నారో వారిని గుర్తించి ఇవ్వాలని అన్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ గొడుగు కింద పనిచేస్తున్న రైతు బజార్లను, ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. సమావేశం అనంతరం మార్కెట్ ఆవరణలో మహిళా ఉద్యోగులు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలి ని వర్తకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాస్కర చారి, జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, ప్రత్యేక ఆహ్వానీతులు పిఎసిఎస్ చైర్మన్ చామ కృష్ణ రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ నేరస్తుడి అరెస్ట్

-33 కేసుల్లో 74 స్నాచింగ్‌లు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: చైన్ స్నాచింగ్ లు చేసే అంతర్జాతీయ నేరస్థున్ని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 59 గ్రాముల బంగారం రూ 2.50 లక్షల నగదు, ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన విశ్వనాథ్ కొలువాడి అలియాస్ అచ్యుత్ కుమార్ (34) కర్ణాటక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో అనేక చైన్ స్నాచింగ్లకు పాల్పడ్డాడు. మొదటగా 2015 సంవత్సరంలో చేంజ్ మ్యాచింగ్ చేసిన కేసులో పోలీసులు అరెస్టు చేశారు. అలా ఇతనిపై 33 కేసులు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రంలో 74 చైన్ స్నాచింగ్ లకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. కాగా బుధవారం కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ ప్రాంతంలో అతన్ని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 59 గ్రాముల బంగారం, రూ 2.50 లక్షల నగదు ఒక ద్విచక్ర వాహనం మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ప

ప్రజల పక్షాన పోరాడితే అరెస్టులా?

జడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామ, అక్టోబరు 9 ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించి మోసపూరితంగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ నాయకులు సర్కార్‌ను ప్రశ్నిస్తే పోలీసుల చేత అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. కొడంగల్‌లో నిర్మిస్తున్న ఫార్మాసిటీకి వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగామాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పాదయాత్ర చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను నందిగామ పోలీసులు అరెస్టు చేయడంఅన్యాయ మన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతు సంక్షేమంకోసం అవసరమైతే ప్రాణాత్యాగానికైనా సిద్ధమని వారు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు నర్సింలు మాజీ ఉపసర్పంచ్ మేక్కొండ కుమార్‌గౌడ్ దారసురేష్ నర్సింలు ఈశ్వర్ ఏఎస్‌ఐ గోపాల్ పీలసులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, అక్టోబరు 9 ప్రభాతవార్త కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడేమ లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ స్పష్టం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సిఎం రిలీఫ్‌ఫండ్‌కు ధరకాస్తు చేసు కున్న బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ చెక్కులను అందజేశా రు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహులు మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు సి నరసింహులు బొమ్మ గళ్ల నర్సింలు ఎర్రగారి రమేష్ ఎర్రగారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో సత్తా చాటిన భార్యాభర్తలు

ధారూర్, అక్టోబరు 9, ప్రభాతవార్త మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు కావలి అంజయ్య కూతురు జ్యోతి డిఎస్సీలో జిల్లాస్థాయి 7వ ర్యాంకు సాధించింది. పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ జ్యోతి టీచర్ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

దుర్గామాత దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్

తలకొండపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామంలో శ్రీదుర్గామాత ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ఏడవ రోజు సరస్వతి మాతగా దర్శనమిచ్చిన అమ్మవారికి కల్వకుర్తి మాజీ ఎమ్మెలే్య జయపాల్‌యాదవ్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు వర్థిల్లాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జడ్పి మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహా రెడ్డి విజయ్‌కుమార్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ జయమ్మ శ్రీనివాస్ నాయకులు జోగువీరయ్య మోహన్ లాల్ లక్ష్మీనారాయణ మస్క వెంకటయ్య భగవంతు యాదయ్య తిరుపతయ్య ఉత్సవ కమిటీ సభ్యులు చిల్కం బాలస్వామి భషమోని శ్రీను శీలం దశరథం చిల్కం రవి భయ్య సత్యం శీలం మాధవులు మాదిగట్ల గోవర్ధన్ కుమ్మరి వెంకటేష్ భయ్యా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం రీలిఫ్‌ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

తలకొండపల్లి, అక్టోబరు 9 ప్రభాతవార్త కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాలాజీ సింగ్ ఆధ్వర్యంలో రాజమోని శ్రీశైలంకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం రాజమోని నారాయణ రాజమోని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు పట్టం కట్టిన హర్యాన ప్రజలు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 9, ప్రభాతవార్త : హరియాణా ప్రజలు సుపరిపాలనకు పట్టం కట్టారని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ది స్పిరిట్ ఆఫ్ హోమ్‌కమింగ్ దీపావళి

దీపావళి అనేది కలిసిమెలిసి గృహప్రవేశాన్ని ప్రతిబింబించే పండుగ. ఈ భావోద్వేగ ప్రయాణంలో ముడిపడిగ్లోబల్‌స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌వివో ఎఫ్‌సిబి ఇండియా సహకారంతో రూపొందించిన దిస్పిరిట్ ఆఫ్ హోమ్ కమింగ్ పేరుతో హృదయపూర్వక దీపావళి ప్రచారాన్ని ప్రారంభించింది.

శృంగేరి శంకరమఠంలో సరస్వదీ దేవి అలంకారంలో అమ్మవారు

శంషాబాద్, అక్టోబరు 9 ప్రభాతవార్త శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఉట్‌పల్లిలో ఉన్న శ్రీశృంగేరి శంకరమఠము శ్రీ శారదా చంద్రమౌ ళీశ్వర స్వామి ఆలయంలో దేవినవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో నవ రాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో శాస్త్రక్తయుంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి వేడు కల సందర్భంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి వివిధ రూపా లలో అలంకరిస్తున్నారు.

ఫార్మారైతులకు అండగా బిఆర్ఎస్ పాదయాత్ర అడ్డుకున్న పోలీసులు

దుద్యాల, అక్టోబరు 9 ప్రభాతవార్త కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాకంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పాదయాత్ర నిర్వహించేందుకు బయలుదేరిన బిఆర్ఎస్ నేతలు ఫార్మాబాధి గ్రామాల రైతులు ప్రజలు పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం నుంచి పాదయా త్రగా బయల్దేరారు. హాకింపేట్ దగ్గర నారాయణ జిల్లా ఎస్పీ యోగేష్ గౌత మ్ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో పోలీసులు మోహరించి పాదయాత్రగా వస్తున్న రైతులు ప్రలు మరియు బిఆర్ఎస్ శ్రేణులను అడ్డుకున్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులకు రైతులకు బిఆర్ ఎస్ శ్రేణులమధ్య తోపులాట జరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పాద యాత్రను ఆపే ప్రసక్తే లేదని కొద్దిసేపు అక్కడే బైఠాయించారు. దుద్యాల ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్ ఎస్సీ యోగేష్ గౌతమ్‌లు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం దుద్యాల ఎమ్మార్వోకి మెమోరడం ఇచ్చారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ మండలాలతో పాటు షాద్‌నగర్ పట్టణానికి చెందిన 76 మంది లబ్దిదారులకు 19 లక్షల 39 వేల ఐదు వందల రూపాయల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 9 ప్రభాతవార్త: బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని స్టేడియం చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు 2 కే రన్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై 2 కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని క్రీడాకారులు, యువత పాల్గొని ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెప్పే విధంగా జిల్లాలోని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వ హించుకుంటున్నారని, ఈ సంబరాల్లో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు 2 కే రన్ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టామని చెప్పారు. జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పిల్లలకు వ్యాస రచన, క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని, దసరా పండుగను తెలంగాణ ఆడబిడ్డలు పెద్దఎత్తున జరుపుకుంటారని, ఆ సంస్కృతిని మనం ఇంకా కొనసాగించే విధంగా ప్రచారం కల్పించే విధంగా పకడ్బంధీగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. మహిళలకు, బాలికలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తూ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ లో పెద్దఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి వై.దామోదర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి కె.రామచంద్రరాజు, ఇతర క్రీడా కారులు, క్రీడాకారిణులు, పోలీస్‌యంత్రాంగం పాల్గొన్నారు.

నాలాపై నిర్మాణం కూల్చివేత

ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన నాలాలో నిర్మాణాన్ని కూల్చివేయిస్తున్న ఇరిగేషన్ ఏఇ పరమేశ్

ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త: వరదనీటి కాలువలు, నాలాల వద్ద నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఇ పరమేశ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన శ్రీనిధి నెస్ట్ వెంచర్‌లో ఓప్లాట్ యాజమాని నాలాపై సిమెంట్ కాంక్రీట్‌తో గోడ నిర్మాణం చేస్తుండటంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఇరిగేషన్ ఏఈ పరమేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ సిబ్బంది చేరుకొని వెంచర్‌లో ఎగువ నుంచి వరదనీరు వచ్చే నాలా కల్వర్టు వద్ద నిర్మాణ పనులను నిలిపి వేసి జేసీబీతో గోడను కూల్చివేయించారు. నాలాను ఆక్రమించడం, అడ్డంగా గోడ నిర్మాణం చేయకూడదని ఏఈ పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

-సిఎంకు వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ టౌన్, అక్టోబరు 9, ప్రభాతవార్త: ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం ఉప ముఖ్యంత్రి భట్టి విక్రమార్కతో కలిసి వినతి పత్రం అందచేశారు. బుధవారం సిఎంను హైదరాబాద్‌లో కలుసుకుని శాలువాతో సత్కరించి మెమోరండాను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ని మంజూరు చేయాలని వినతి చేయ గా సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గంలో అభి వృద్ధి పనులు చేపట్లేందుకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేత వ్యవహార శైలిపై సీపీఐ ఆగ్రహం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్దుల జంగయ్య

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : బీఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్ కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలపై చేసిన ఆరోపణలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య తీవ్రంగా ఖండించారు. కమ్యూనిస్టు పార్టీలకు విశాలమైన ధృక్పథం ఉంటుందని, ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పోరాడే శక్తి సామర్థ్యాలు కమ్యూనిస్టు పార్టీలకు ఉంటుందని అన్నారు. మూసీ నిర్వాసితుల కోసం చర్చిద్దాం రండి దాని పరిష్కారం కోసం ఏం చేయాలో సలహాలు, సూచనలు ఇవ్వండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను ఆహ్వానించారని, కానీ ప్రధాన ప్రతిపక్షంగా ఉండి మీ పార్టీ వాళ్లు వెళితే ఏం మాట్లాడారో దానికి సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ మీద రాజకీయ పోరాటం చేయదలిస్తే చేయండి మాకేం అభ్యంతరం లేదని, కానీ కమ్యూనిస్టులను కించపరుస్తూ మాట్లాడడం సరికాదని ఆయన హితవు పలికారు. డబుల్ బెడ్ ఇండ్లు కట్టి ఒక్క ఇంటిని కూడా పేదలకు పంచకుండా వదిలేసిందని బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జూరాల బ్యాక్ వాటర్ తీసుకొని నిర్మించగలిగితే 73 కిలోమీటర్ల దూరం 9 వేల కోట్లతో పూర్తవుతుందని రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం అప్పటి ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపిందని, అప్పటి ప్రభుత్వం ఎటూ తేల్చలేదని, 2009 ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కుర్చీ వేసుకొని రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కట్టిస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. 2014లో మీ పార్టీ అధికారంలోకి వచ్చాక నిర్మిస్తారని ఆశపడ్డ ఈ ప్రాంత ప్రజలను మోసం చేసి 50 వేల కోట్ల బడ్జెట్‌తో శ్రీశైలం బ్యాక్ వాటర్ తీసుకొని కట్టిస్తామని నిర్ణయించారని, కానీ కట్టించారా సమాధానం చెప్పాలన్నారు. లక్ష్మీదేవిపల్లి దగ్గర ఒక్క పునాది రాయినైనా వేశారా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ఎప్పుడు పేదల పక్షమని, పేదలకు అన్యాయం జరిగితే చూస్తూ చూస్తూ ఊరుకోమని అన్నారు. వరల్డ్ బ్యాంకులో అప్పు తెచ్చి మూసీని ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారని, అప్పు తెచ్చిన తర్వాత అప్పును తిరిగి ఎలా చెల్లిస్తారనేది అఖిలపక్ష సమావేశంలో మా పార్టీ నాయకులు మా ఎమ్మెల్యే పూనమనేని సాంబశివ రావు అడుగుతారని, మీరు కూడా అడగండని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సమాధానం వస్తుందో చూసి పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకానీ కమ్యూనిస్టుల మీద ప్రజా సంఘాల మీద ఆరోపణలు చేయడం సూర్యుడి మీద ఉమ్మి వేయడమే అవుతుందన్నారు. కావున అలాంటి ఆరోపణలు చేయడం మానుకోండని హితవు పలికారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి, విజేయ్‌కుమార్

విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసిన రాజేంద్రనగర్ జోన్ అడిషనల్ డి.సి.పి విజయ్‌కుమార్ పాల్గొన్న ఇన్స్‌ఫెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి

మొయినాబాద్, అక్టోబరు 09,ప్రభాతవార్త : యువత మత్తును వీడాలంటే అది క్రీడలతోనే సాధ్యమని, ప్రస్తుత యువతకు ఉన్నటువంటి పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడికి గురై చిన్న, వయస్సులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ప్రస్తుత సమాజంలో యుతకు మత్తు, మాదకద్రవ్యాలకు, పేకాటలకు, సెల్‌ఫోన్ వ్యసనానికి దూరం కావాలంటే అది కేవలం ఆటలతోనే సాధ్యమౌతుందని, రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి, విజేయ్‌కుమార్ అన్నారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో ఉన్న కె.జి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్లీ పోలీస్,2024 వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు,, మొయినాబాద్ పోలీసువారు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌కు మండలంలోని అజీజ్‌నగర్, రెడ్డిపల్లి, చిన్నమంగళారం, పెద్దమంగళారం, కాశీంబౌలి, మొయినాబాద్, సురంగల్, శ్రీరామ్‌నగర్, కనకమామిడి, చందానగర్, అప్పోజిగూడ, అప్పరెడ్డిగూడ, ఎన్కెపల్లి, వెంకటాపూర్, గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువత 14 టీంలు పోటిపడ్డాయి, చివరకు మొదటి స్థానంలో అజీజ్ నగర్ వాలీబాల్ టీం, మొదటి స్థానం దక్కించుకుంది, రెండవ స్థానంలో రెడ్డిపల్లి, ముడవస్థానంలో చందానగర్, నాల్గోవ స్థానంలో కనకమామిడి గా నిలిచారు, ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాజేంద్రనగర్ జోన్ అడిషనల్.డిసీపి.విజయ్‌కుమార్ హాజరయ్యారు, అనంతరం విజేతలకు బహుమ తులను, నగదును అందజేశారు, టోర్నమెంట్‌కు కళశాల ప్రాంగణములో వాలీబాల్‌కోర్టును ఇచ్చిన కళశాల ఇన్‌చార్జ్ రవి కి, వాలీబాల్ టోర్నమెంట్ లో జాతీయ స్థాయి రెఫ్రిలుగా బాధ్యతలు చేప్పటిన శ్రీనాథ్, భరత్ గౌడ్, గన్నేపాగ కిరణ్, లక్ష్మణ్, కావేరీ కె.జిరెడ్డి, పీడిలకు అడిషనల్ డీసిపి సన్మాణించారు, ఈ కార్యాక్రమంలో చేవెళ్ల ఏసిపి, కిషన్, మొయినాబాద్ మండల ఇన్స్‌ఫెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, వారితో అతిథిగా వచ్చిన రాజేంద్రనగర్ అడిషనల్ డీసిపికి సన్మానించారు,

లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: అనుమానాస్పదస్థితిలో ఓ లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హరియానా రాష్ట్రం జింద్ జిల్లా రాంనగర్‌కాలనీకి చెందిన సికీంధర్ (49) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. హరియానా రాష్ట్రం నుంచి లారీ నడుపుకుంటూ హైదరాబాద్‌కు నాలుగు రోజుల క్రితం వచ్చాడు. ఇక్కడ ఒక ట్రావెల్స్ పోర్ట్ ఏజెన్సీ ద్వారా నల్లగొండ జిల్లా చింతపల్లిలో కాటన్ సీడ్స్‌ను లారీలో నింపుకొని హరియాను బయలుదేరాడు. మార్గమధ్యలో ఔటర్‌రింగ్‌రోడ్డుపై వెళ్తుండగా ఘణాపూర్ సమీపంలోకి రాగానే లారీ ఆపి డ్రైవింగ్‌సీట్‌లో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అతని శరీరంపై ఏలాంటి గాయాలు లేకపోగా లారీలో అనుమానాస్పదంగా మృతిచెందగా స్థానిక ఓఆర్ఆర్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు ఘట్‌కేసర్ పోలీసులు ఘనా స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. డ్రైవర్ సుక్విందర్ అతిగా డ్రైవింగ్ చేయడం వల్ల అలసటతో గాని, అనారోగ్యంతో గాని మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అంటున్నారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి ట్రాన్స్‌పోర్ట్ ఏజెంట్ చెమ్మ శంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

రైలు పట్టాల వద్ద పశ్చిమబెంగాల్ వాసి మృతి

ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త: రైలు పట్టాల దగ్గర గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని జిఆర్‌పీ పోలీసులు స్వాధీన ం చేసుకున్న స ంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎన్ఎఫ్‌సీనగర్ రైల్వేవంతెన వద్ద గుర్తుతెలియని వ్యక్తి శవం పడి ఉందని సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందడంతో వారు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని వద్ద లభించిన ఆధార్‌కార్డు ద్వారా పశ్చిమబెంగాళ్‌కు రాష్ట్రానికి చెందిన వాడుగా గుర్తుంచారు. 45 సంవత్సరాలు కల్గిన గుర్తుతెలియని వ్యక్తి వంతెన కింద ఫిట్స్ అనారోగ్యం కారణంగా మృతిచెందినట్లు తెలుస్తోందని తెలిపారు. శవాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామని ఎవరైనా తెలిసిన వారు ఉంటే జిఆర్‌పీ పోలీసు సెల్ 9440083160, 8712658581లకు సంప్రదించాలని సూచించారు.

మూఢ నమ్మకాలపై ప్రజలను చైతన్య పరచాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబరు 9 ప్రభాతవార్త: మంత్రాలు, చేత బడులు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని జిల్లా ఎస్పీకి దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి హన్మ కొండ దయాసాగర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డిని తన కార్యాలయంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ ఇటీవల కాట్రియాల్ గ్రామంలో మంత్రాలు, చేతబడి, మూఢ నమ్మకాల పేరుతో దళిత మహిళ ద్యాగల ముత్తవ్వను సజీవ దహనం చేసిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. వివిధ రంగాలు అభివృద్ధి చెందుతుంటే సమాజం మూఢత్వంలో మునిగిపోతు తోటి వారిని బలి తీసుకోవడం ఆటవికం అమానుషమన్నారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేశాకే డిఎస్సీ ఉద్యోగాల నియామకం చేపట్టాలి

వికారాబాద్ రూరల్, అక్టోబరు 9 ప్రభాతవార్త ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేశాకే డిఎస్సీ ఉద్యోగాల నియామకం చేపట్టాలని మహాజన పోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి అనుబంధ శ్రేణులతో మందకృష్ణమాదిగ పిలుపు మేరకు వికారాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌కు బధువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ ఫలితాలను సుప్రీంకోర్టు సూచించిన విధంగా ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేయకుండా డిఎస్సీ ఉద్యోగాల నియామకం చేయడం మాదిగ జాతికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై నిర్దిష్టమైన జడ్జిమెంట్ ఇస్తూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని తెలిపింది. ఈక్రమంలో జడ్జిమెంట్ వెలువడిన ఆరగంటలోనే సిఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ దేశంలోని ముందుగా ఎస్సీ రిజర్వేన్లు వర్గీకరణ అమలుచేసి మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుతం వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేస్తామని అవసరమైతే ఒక ఆర్డినెన్స్ తెచ్చి అయినా సరే వాటిని అమలు ఏసి తీర్థమని హామీ ఇవ్వడ జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న నియామక పత్రాలను ఆపేసి ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసి తర్వాతే ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు అమలు చేస్తే మాదిగలకు సామాజిక న్యాయం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యాక్షుడు పి నర్సింలు వి కృష్ణ మాదిగ ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి మహేందర్ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ఆనంద్‌కుమార్ రవికుమార్ మహిళా నాయకులు పుష్ప పూడూరు మండల నాయకులు క

గురుకుల్‌లో ముగిసిన ముగ్గుల పోటీలు

ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ గురుకుల్ మైదానంలో ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జన చైతన్యసేవాసమితి, స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ బర్ల పద్మమ్మ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌లు విచ్చేసి ముగ్గులపోటీలను తిలకించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు ఆడపడుచులకు ఉచితంగా మెహిందీ వేయించారు. యువతులు వివిధరకాల రంగులతో రంగవళ్లులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తామని నిర్వహకులు తెలిపారు. కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మాజీ వార్డు సభ్యులుబర్ల దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్లరాధాకృష్ణ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజ నేయులు, కార్యదర్శి శశిధరణ్, అబ్బసాని పొన్నయ్యయాదవ్, రాజ బోయిన రాంచందర్, జేసీఎస్‌ఎస్ ప్రధానకార్యదర్శి సారశ్రీనివాస్‌గౌడ్, ఆర్గనైజింగ్‌కార్యదర్శి శివరాత్రి సురేశ్, నాగభూషణంచారీ, దంతూరి గోపాల్‌గౌడ్, అబ్బగోని నందగోపాల్‌గౌడ్, రమేశ ,సుధాకర్‌గౌడ్, సాయిరాం, వంశీ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా పరుశరాం

ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా పరుశరాం నియమితులయ్యారు. ఈమేరకు రాచకొండ సీపీ సుధీర్‌బాబు పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత మార్చి 2వ తేదీ నుంచి ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఏడు నెలల పాటు విధులు నిర్వ హిస్తున్న ఎస్.సైదులుపై ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ కుమారుడు ఓహత్య కేసులో నిందితుడు నరేశ్ ఫిర్యాదు చేయడంతో సీపీ విచారణ జరిపి సీఐని సస్పెండ్ చేశారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పరుశరాంను సీపీ ఘట్‌కేసర్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా వై.రవీందర్‌ను నియమించారు. ఎల్‌బినగర్ సీసీఎస్ నుంచి ఆయన ఘట్‌కేసర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీపై వచ్చారు. బదిలీపై వచ్చిన సీఐ పరుశరాం బుధవారం పీఎస్‌లో బాధ్యతలు చేపట్టారు. ఘట్‌కేసర్ ఎస్ఐ అశోక్‌ను ఎల్‌బినగర్ సీసీఎస్‌కు బదిలీ చేస్తూ సీపీ ఆదేశాలు ఇచ్చారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ మండలాలతో పాటు షాద్‌నగర్ పట్టణానికి చెందిన 76 మంది లబ్దిదారులకు 19 లక్షల 39 వేల ఐదు వందల రూపాయల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్దిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోత్తరకం గోధుమ విత్తనాన్ని విడుదల చేసిన నూజివీడ్ సీడ్స్

సీడ్స్ కంపనీలో కేక్ కట్ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

మేడ్చల్, అక్టోబరు 9. ప్రభాతవార్త ః అధిక దిగుబడినిచ్చే కొత్త రకం గోధుమ విత్తనంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నూజివీడ్ సీడ్స్ కంపనీ ఎండీ మండవ ప్రకాకర్‌రావు అన్నారు. నూజివీడు సీడ్స్ కంపనీ కొత్తగా ఎన్‌డబ్ల్యుఎస్ 2194 బాద్షా పేరతో తయారు చేసినగోధుమవిత్తనాన్ని ఆన్‌లైన్ ద్వారా మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల నూజివీడు సీడ్స్ కంపనీలో బుధవారం కంపనీ ఎండీ విడు దల చేశారు. ఈ సందర్భంగా కంపనీలో కంపనీ ప్రతినధులు, కార్మికులు కేక్ కట్ చేసి విత్తనానికి స్వాగతం కలికారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ద్వారా ఆయన మాట్లాడుతూ ఇది భారత ప్రభుత్వంచే ఆమోదించబడిన మొదటి గోధుమ రకం విత్తనమని అన్నారు. పంటలోని ప్రతి గింజ నాణ్య తతో ఉంటడంతో మార్కెట్‌లో రైతులకు అధిక ధర పలుకుతుందన్నారు. తెలంగాణ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల్లో ఈ పంటకు అనుకూలంగఉంటుందని, రైతులు ఈవిత్తనాన్ని ఉపయోగించి అధిక దిగుబడితో లాభాలను ఆర్తించాలని కోరారు కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబరు 09 ప్రభాతవార్త : మండల పరిధిలోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాకు చెందిన ఇస్లావత్ బిచ్చి అనారోగ్యంతోబుధవారం ఉదయం 6గం.లకు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్‌మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్‌వెంటనే కానుగుబావిచేరుకునిబిచ్చిమృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని రావి చెడు గ్రామానికి చెందిన కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎంపిటిసి గోపాల్, డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీసర్పంచ్ రాములు, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, రైతు సమితి సభ్యులు నరసింహ,డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ వార్డు సభ్యులు భీమన్ లక్ష్మణ్, నాయకులు లక్పతి, శ్రీను, రాజు బిచ్చయ్య, టిక్‌లాల్, కిషన్, చందర్, కోటయ్య, పాండు, సేవ్య లక్ష్మణ్, రవి, గోపి, శంకర్, జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, నర్సింగ్, జగన్ నాయకులు పాల్గొన్నారు

సొంత డబ్బుతో మురికిని క్లీన్ చేయించుకుంటున్న కాలనీవాసులు

మున్సిపల్‌అధికారులపై అగ్రహం వ్యక్తం చేస్తున్న భాగ్యనగర్ కాలనీ వాసులు

– మాట్యాక్సు లేమో కావాలి...అభివృద్ధి పట్టదా

సొకులు చెబుతూ కాలం గడుపుతున్న అధికారులు.

ఇబ్రహీంపట్నం, అక్టోబరు10, ప్రభాతవార్త : ఆ మున్సిపాలిటీ నియోజకవర్గ కేంద్రం..పదుల సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు..జిల్లా కలెక్టరేట్‌కు కూతవేటు దూరం.. కాని అభివృద్ధి మాత్రం శూన్యం. పాలకుల నిర్లక్ష్యమా లేక అధికారుల వైఫల్యమా అర్థంకాదు.. అభివృద్ధి మాత్రం ఏమాత్రం కనిపించ డంలేదు.అ మున్సిపాలిటీని చూస్తుంటే గ్రామపంచాయితీకి ఎక్కువ.మున్సిపాలిటీకి తక్కువ అన్నట్లు కనిపిస్తుంది. అది ఏ మున్సిపాలిటీ అనుకుంటున్నారా... రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మున్సి పాలిటీ. ఈ మున్సిపాలిటీలో భాగ్యనగర్ కాలనీ అంటు ఓ కాలని ఉందని అధికారులకు తెలియదా లేక మర్చి పొయారా..?అంటు కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ట్యాక్సులు కట్టేటప్పుడు..ఎవరైనా నూతన నిర్మాణాలు చేపట్టేటప్పుడుతమ కాలనీ గుర్తొస్తుంది తప్ప అభివృద్ధి చేయాలని ఏమాత్రం గుర్తుకు రాదు అంటు కాలనీ వాసులు అధికారులపై మండిపడుతున్నారు. ట్యాక్సులు వసూలు చేసినప్పుడు ప్రజలకు కనీస వసతులు కల్పించాలనే చిత్తశుద్ధి కూడ అధికారులకు ఏమాత్రం లేదని కాలనీ వాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో మురికి కంపుతో గత కొన్నేళ్లుగా బాధ పడుతున్నా అధికారులు సమస్యకు పరిష్కారం చూపడంలో విఫలమయ్యారంటున్నారు. ఇండ్ల మధ్యలో మురికి నీరు నిలిచి దోమలు విప రీతంగా పెరిగి కాలనీ వాసులు టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు గురవుతున్నారు. కాని అధికారులకు ఏమాత్రం కనికరం లేదు. గత కొన్ని నెలలుగా కనిసం దోమల నివారణకు బ్లీచింగ్, ఫాగింగ్ వంటివి కూడా చేయక పోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

సొంత డబ్బుతో క్లీన్ చేయించుకుంటున్నాం..

– కాలనీ వాసుడు గుంటి కిరణ్

మున్సిపల్ అధికారులు గత కొన్ని నెలలుగా మురికిని తొలగించక పోవడంతో దోమలు విపరితంగా పెరిగి డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విషజ్వరాల భారిన పడుతున్నాం. మాఇంటి పరిసరాల్లో సుమారు పది మందికి పైగా విషజ్వరాలు సోకాయి. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదు. అసలు మా కాలనీ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోనే ఉందా అని మాకు అనుమానం వస్తుంది. మురికి సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులకు, పాలకులకు గత కొన్నేండ్లుగా సమస్యను విన్నవించినా కాని మా సమస్యకు పరిష్కారం చూపడంలేదు. కాలనీలో కనీసం వీది లైట్లు కూడ లేక ఇబ్బందులు పడుతున్నాం. మురికిని క్లీన్ చేయాలని అధికారులను ఎన్నిసార్లు కోరినా స్పందించకపోవడంతో సొంత డబ్బుతో క్లీన్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మా కాలనీ సమస్యకు పరిష్కరం చూపండి.

శాసనమండలి చీఫ్‌విప్‌కు శుభాకాంక్షలు వెల్లువ

మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్‌గా పట్నం మహేందర్‌రెడ్డి బుధవారం నగరంలో బాధ్యతలు చేపట్టిన చేపట్టిన తరుణంలో జిల్లా గ్రంథాలయల సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ పొన్న వెంకట్‌రెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, రమేష్,యాదయ్య, సతీష్ యాదవ్ తదితరులు కలిసి శాలువాలు కప్పిబొకేలతో ఘనంగా సన్మానించారు.

ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత

షాబాద్, అక్టోబరు9, ప్రభాతవార్త :ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ో ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ కేతన, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

షాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త: బూత్ స్థాయిలో కార్యకర్తలు సభ్యత్వాలు అధికంగా చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండలం తాళ్లపల్లిలో బూత్ అధ్యక్షులు నర్సింలు, నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బూత్ బలంగా ఉంటేనే రాబోవు రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమన్నారు. సభ్యత్వం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూర్ మాణెయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు దాదే మహేష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు మహేందర్, మండల ఉపాధ్యక్షులు అనంతం, సురేష్ తదితరులు ఉన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

తహశీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

కొడంగల్,అక్టోబరు 9ప్రభాతవార్త : తెలంగాణారాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని కొడంగల్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో 8వ రోజు తహశీల్దార్ విజయ్‌కుమార్,డిప్యూటీ తహశీల్దార్, తాహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు మండలస్థాయి శాఖల సిబ్బంది బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు.ఉత్సవాల్లోడిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,ఎ లక్షన్ డీటీ అనిత,సిబ్బంది సంధ్యా రాణీ, సుజాత. జ్యోతి, వ్యవసాయశాఖ ఏఈ లావణ్యలతో పాటు జూనియర్ అసిస్టేంట్‌లు గోపాల్ పాల్గొని బతుకమ్మలలతో పాల్గొని అడవి,పాడి సంబు రాలు చేసుకున్నారు.

ఉర్సుఉత్సవాలను జయప్రదం చేయండి

ఉర్సు ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఎలికట్ట దర్గా

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 09) : మండలంలోని ఎలికట్ట గ్రామ పరిధిలో గల హజరత్ సయ్యద్ అబ్బాస్ షా ఖాద్రీ చిస్టీ ఉరిఫియత్ పీర్‌గైబ్ సాబ్ రహమతుల్లా 175వ ఉర్సు ఉత్సవాలు ఈనెల 21 నుండి ప్రారంభం కానున్నాయని దర్గా నిర్వాహకుడు మహ్మద్ అన్వర్ పాష వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 21న గంధోత్సవంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. అక్టోబరు 22న దీపారాధన, 23న ఫాతేహా ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలకు షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, అంజయ్య యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని తమవంతుగా దర్గా అభివృద్ధికి ఆర్థిక సాయం అందించాలని పిలుపునిచ్చారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్,అక్టోబరు9,ప్రభాతవార్త:తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మంగళవారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇక్కడ 7వ రోజునే సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవడం అనవాయితీగావస్తోంది. గురుకుల్ మైదానంలో జనచైతన్యసేవా సమితి,స్వామివివేకానంద యూత్, యువజనసంఘాల సంయుక్త ఆధ్వర్యంలోమాజీ సర్పంచ్-జన చైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరియాదవ్‌నేతృత్వంలో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రజాప్రతి నిధులు, నాయకులను నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. శివారెడ్డి గూడ, బొక్కోనిగూడ, దత్తాత్రేయనగర్, బాలాజీ నగర్, గాంధీనగర్, ఇడబ్ల్యు ఎస్ కాలనీ, రాంనగర్, అంబేద్కర్‌నగర్, ఎన్ఆర్‌నగర్, టీచర్స్‌కాలనీ, కెఎల్ ఆర్‌నగర్, సాయినగర్, మేడపాటినగర్, వేమనానగర్, పటేల్‌నగర్ తదితర కాలనీల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మలనుచిన్న చెరువు,ఎరుమల్లెవాగు, చెట్టేరు కుంటలో నిమజ్జనం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయ కర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్లు బర్ల శశికళ, కొమ్మగోని రమాదేవి, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ పాల్గొన్నారు.

గురుకుల్‌లో దుర్గామాత పూజ,అన్నప్రసాద వితరణ

ఘట్‌కేసర్,అక్టోబరు9, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో దుర్గామాత పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలుచేయగా వారిని సన్మానించారు.అనంతరం అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని వారు భోజనం వడ్డించి ప్రారంభించారు.దుర్గామాతను పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వహకులు కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలతో ఆధ్యాత్మిక శోభ: వజ్రేశ్

ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త: దసరా సందర్భంగా నిర్వహిస్తున్న దేవినవరాత్రి ఉత్సవాలతో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆయన దుర్గామాతను దర్శించుకొని నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేయగా నిర్వహకులు సన్మానించారు. ఘట్‌కేసర్ ఎదులాబాద్ రోడ్డులోని నాగులమ్మ .అనంతరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద జై దుర్గాభవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్ మాజీ సమన్వ యకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్ బత్తుల నరేశ్‌యాదవ్, మాజీసర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, మాజీవార్డు సభ్యులు మామిండ్ల చిత్తారియాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బింగి యుగంధర్‌గౌడ్, ఎండి. రహిముద్దిన్, నానావత్ సురేశ్‌నాయక్, విబి. వెంకట నారాయణ, మెడబోయిన జంగయ్య, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజ నేయులు, మున్సిపల్‌పార్టీ ఉపాధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, పి.శశిధరణ్, సామల అమరేందర్, నార్ల మల్లేశ్‌యాదవ్, సాయిచరణ్‌రెడ్డి, మామిండ్ల కార్తీక్‌యాదవ్, కవాడి వేమనరెడ్డి, సందీప్‌రెడ్డి, ఎం.మహేశ్ పాల్గొన్నారు.

నవరాత్రుల ఉత్సవాలలో

దుర్గామాతకు అంజనేయులుగౌడ్ పూజలు,అన్నప్రసాద వితరణ

మక్తాలో దుర్గామాత పూజ చేస్తున్న అంజనేయుగౌడ్

ఘట్‌కేసర్,అక్టోబరు9,ప్రభాతవార్త: చౌదరిగూడ మక్తాలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శ్రీదుర్గాభవాని మణికంఠ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అంజ నేయులుగౌడ్ ఆధ్వర్యంలో దుర్గామాతను మండపంలో ప్రతిష్టించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంజనేయులు గౌడ్, అర్చకులు అమ్మవారిని వివిధ రూపాలలో అంరించి భక్తి, శ్రద్దలతో అమ్మవారిని కొలుస్తున్నారు.ప్రతియేటా ఇక్కడ దుర్గామత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మండపం ఆవరణలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

అమ్మవారికి బిజెపి నాయకుల పూజలు

మేడ్చల్, అక్టోబరు 9. ప్రభాతవార్త ః గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతా మండపంలో మూల నక్షత్రం సందర్భంగా బుధవారం అమ్మవారికి బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకున్న నాయకులు ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రజలుసుఖసంతోషాలతో ఉండే విదంగా చూడా లని అమ్మవారికి వేడుకున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు అశోక్, శ్రీధర్, గణేష్, పవన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

కొడంగల్,అక్టోబరు9ప్రభాతవార్త: కొడంగల్‌పట్టణంలోని సిటిజన్ క్లబ్ మైదానంలో దేవి నవరాత్రిఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సనాతన ధర్మ పరిరక్షణ సమితి అద్వర్యంలో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బతుకమ్మ ఆటాపాటలతో హోరెత్తున్నాయి. యోగిని బ్రహ్మకుమారి పరిమళ కొడంగల్‌నియోజకవర్గ ఇంచార్జ్ అద్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా సనాతన ధర్మ పరి రక్షణసమితి గౌరవ అద్యక్షులు,మున్సిపల్ చైర్మేన్ ఆర్ జగదీశ్వర్‌రెడ్డి,అద్యక్షులు కొట్రికలక్ష్మీ నారాయణగుప్త,విశ్రాంత ఉపాద్యాయులు రాధాకృష్ణ,అచ్చుకట్ల శ్రీకాంత్,ఉపాద్యాయులు అశోక్, వెంకట్ రాములు,మాఫీ వెంకట్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్

మార్కండేయ ఆలయంలో పండుగలా అక్షరాభ్యాసం

ఆమనగల్లు, అక్టోబరు09, ప్రభాతవార్త: దేవినవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్కండేయ కొండపై గలమార్కండేయ దేవాలయంలో బుధవారం దుర్గాదేవి శ్రీసరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీసరస్వతి దేవి అవతారంలో పూజలందుకున్న సంధర్భంగా నిర్వహకులు మార్కండేయదేవాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పండగలానిర్వహించారు. అక్షరాభ్యాసంకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న

చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న నిర్వహకులు

చిన్నారుల చేత తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాలను చేతితో రాయి ంచారు. అంతకు ముందు ఆలయ పూజారి చెరుకు అక్షయ్‌కుమార్ ఆధ్వర్య ంలో దుర్గాదేవికి నిత్యపూజలు నిర్వహించారు. ప్రముఖ చిత్రకారుడు అప్పం రాఘవ ఉదయశ్రీ, మసున మురళీధర్‌మానస దంపతులు అమ్మవారికి నిత్య పూజలు చేశారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. శ్రీసరస్వతి దేవి అవతారంలో నిర్వహించిన పూజలతో ఆలయ పరిసరాలు సరస్వతిదేవి నామస్మరణతో మారుమ్రోగిపోయాయి. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, అప్పం శ్రీనివాస్, పున్న శ్రీనివాస్, మామిడిశెట్టి రవి, ఎంగలి రమేశ్, రాఘవేందర్, తిరుపతయ్య, బోడలింగం, సోమశేఖర్, చంద్రమౌళి, శ్రీధర్, నిరంజన్, చిలుకూరి ఆంజనేయులు, ఎంగలి ప్రసాద్, అలివేలు, లతశ్రీ, ఉదయశ్రీ, ఎంగలి రమ్యశ్రీ, సుజాత, లీలావతి, పద్మ, నీరజ ఉన్నారు.

కన్యకపరమేశ్వరి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు

ఆమనగల్లు,అక్టోబరు09,ప్రభాతవార్త:పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలోదేవిశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.బుధవారం నాటికి ఉత్సవాలు ఏడవరోజుకు చేరు కున్నాయి. ఉత్సవాలకు వయోభేదం లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. కాగా ఏడవరోజు బొజ్జ నరసింహ్మా, బికుమాండ్ల ప్రమోద్, బికుమాండ్ల రవి దంపతులు అమ్మవారికి పూ